సేవలు చేస్తేనే గొప్ప గౌరవం లభిస్తుంది

పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

విశాలాంధ్ర-పలాస : ఎవరైనా సేవలు చేస్తేనే వారికి గొప్ప గౌరవం లభిస్తుందని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శనివారం కాశీబుగ్గ పల్లివీధిలో గల జెఎస్ఎం బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్‌గా పని చేసిన జాన్ అప్పారావు సేవలకు జిల్లా పాస్టర్స్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ అసోసియేషన్ పౌండర్ అధ్యక్షులు బిషప్ గంజి ఆర్.ఎజ్రా, జాన్ అప్పారావుకు బిషప్ బిరుదునిచ్చి సత్కరించారు. కార్యక్రమంలో అబ్రహం, బిషప్ డాక్టర్ బిఎస్ సుందర్‌సింగ్, ఎస్.యేసు, రత్నరాజ్ కుమార్, మాత్రపు ఏసుపాదం, బర్నబాస్ బింకం, జి.ఎం.ఎస్ అనిల్‌రాజ్, మున్సిప్ వైస్‌చైర్మన్ మీసాల సురేష్, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ పత్తి అన్వేష్, జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ బోసబాబులు పాల్గొన్నారు.

తీర ప్రాంతాల్లో భారీ పంట నష్టం

ఎంపీకి వివరించిన దాసురాజు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం మరువాడ మేఘవరం పంచాయితీలలోని వరి పంట వర్షాభావ పరిస్థితులకు తీవ్రంగా రైతాంగం నష్టపోయారని, బోరుభద్ర గ్రామానికి వచ్చిన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రాంమోహన్‌నాయడుకి పంట నష్టం వివరాలను మరువాడ సర్పంచ్ ప్రతినిది సూరాడ దాసురాజు వివరించారు. ఇంతకు మునుపు తగు అధికారులకు వివరించిన స్పందన లేదు కావున కరువు మండలంగా సంతబొమ్మాళి ని గుర్తించే విధంగా కృషి చేయాలని, కనీసం మరువాడ మేఘవరం పంచాయితీలనైనా కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని కోరారు. రాష్ట్రం మొత్తం వ్యవసాయం నష్టపోయిందని, ఈ ప్రాంతాలను ప్రత్యేక ద్రుష్టి సారించి ఆదుకోడానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారని దాసురాజు తెలిపారు. ఆయనతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జీరు భీమారావు, మాజి ఎంపీపీ ధర్మార్జునరెడ్డి, మాజీ నీటి సంఘ అధ్యక్షులు కర్రి.రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయులకు ,సూరాడ.దనరాజు, వారది. చంటి, పిట్ట రాజులు, టీడీపి నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

టెక్కలి నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-టెక్కలి: తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువు కోరల్లో రైతాంగం చిక్కుకుందని, కరువు బాధిత రైతాంగాన్ని ఆదుకొనుటకు టెక్కలి నియోజక వర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. శనివారం నందిగాం మండలం కైజాల గ్రామంలో నీరు ఎండిపోయిన వరి చేనును రైతుల సమక్షంలో రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ ఏడాది ఖరీఫ్ ప్రారంభం నుండి వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, వర్షాదారిత ప్రాంతాలతో పాటు కాలువ చివరి భూములకు కూడా సాగు నీరు అందక వరి చేను ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లో రైతులు కరువు కాటుకు బలి అయ్యారని అన్నారు. టెక్కలి నియోజక వర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కరువు ప్రాంత రైతులకు ఆదుకొనుటకు పంటల బీమా పథకం వర్తింప చేయాలని,ఎకరాకు ముప్పై వేల రూపాయిలు పరిహారం అందించాలని,పంట రుణాలు రద్దు చేసి రబీ పంటకు రుణాలు అందించాలని కోరారు.అలాగే రబీ సీజన్లో వరి పంట సాగు చేసుకోవడానికి సాగు నీరు అందించాలని, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతు భరోసా కేంద్రాలు ద్వారా ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, ఏ.పి.రైతు సంఘం జిల్లా కన్వీనర్ గుడ్ల రామకృష్ణ, చిక్కాల గోవిందరావు, చింతు ఏర్రయ్య, తమిరి భుజంగ రావు తోపాటు స్థానిక రైతులు పి.నారాయణ రావు,పి.ధర్మారావు,తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం... జగనన్న సురక్ష : ఎంపీపీ ప్రతినిధి

విశాలాంధ్ర-కవిటి: ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకం పేదలకు వరమని ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. శనివారం మండలంలో గల వరక గ్రామ పంచాయతీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానంవల్ల ప్రజల్లో పలు రకాల రుగ్మతలు తలెత్తుఉన్నాయన్నారు.అందుకు తగినట్లుగానే వైద్యం పేదలకు అందని ద్రాక్షలా మారిందని దీనిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి ప్రజలవద్దకే వైద్యం తీసుకు వచ్చారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి సూర్యనారాయణ రెడ్డి, స్థానిక సర్పంచ్ సావిత్రి పురియ, ఎంపీటీసీ సభ్యులు పీరియా కృష్ణారావు, వైయస్సార్ సిపి నాయకులు నర్తు శివాజీ, శ్రీకాంత్ పురియ, నర్తు శివాజీ, ఎస్సీ ప్రవీణ్,వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస : నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రోడ్ల కనెక్టివిటీ పెంచడం ద్వారా ప్రజా రవాణా అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం శ్రీకాకుళం పాలకొండ ప్రధాన రహదారి రాగోలు నుండి తొగరం వరకు సుమారు పది కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం కొరకు సుమారు మూడు కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పరుచుటకు బీటీ రహదారి పనుల ప్రారంభోత్సవానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి రహదారులు అభివృద్ధి కల్పనకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. తెలిపారు.వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ మొదలుకుని అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఏకైక సీఎం జగన్ అని పునరుద్ఘాటించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావులే కుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షే మ కార్యక్రమాలు అమల వుతున్నా యని చెప్పారు. ప్రజల్లో తన స్థానాన్ని మరింత పదిల పరుచుకొని ఎలాంటి హంగు ఆర్భా టం లేకుండా ఎంతో నిబ్బరంగా పాలన సాగిస్తు న్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలు అమలు పరుస్తూ, ఆదర్శవంతమైన పాలన అంది స్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కు తుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్క రిస్తానంటూ ఇచ్చిన భరోసా అనుగుణంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు,పి ఎ సి ఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

దేశభద్రత భవిష్యత్తుపై విద్యార్థులకు అవగాహన అవసరం

ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఏవో రాణి



విశాలాంధ్ర-కవిటి: దేశభద్రత భవిష్యత్తుపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరం అని ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఏవో రాణి అన్నారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు భారతదేశ భవిష్యత్తు దేశ భద్రత కార్గిల్ లో సైన్యం యొక్క పాత్ర పై అవగాహన సదస్సును పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఏవో రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ టీచర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి భారతదేశ సరిహద్దులు దేశ భద్రత ఇప్పటివరకు జరిగిన ప్రపంచ యుద్ధాలు గూర్చి విద్యార్థులకు వివరించారు.కార్గిల్ దివస్, కార్గిల్ యుద్ధం గూర్చి కార్గిల్ లో ఉన్న సమస్యల గురించి విద్యార్థులకు తెలియజేశారు.ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుంచే దేశ భవిష్యత్తు కొరకు పాటు పడాలని దేశ భద్రతకు తన వంతు కృషి చేయాలని దేశ భద్రత పై అవగాహన అవసరం అన్నారు.ఈ సందర్భంగా జవాన్ వేషధారణలు విద్యార్థులకు వేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్యుని దర్శించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని శనివారం ఉదయం శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయసాయిరాజ్ దేవాలయం నకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘనంగా స్వాగతం పలికారు తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపిక ను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళా వెంకటరావు పరామర్శ

విశాలాంధ్ర-రణస్థలం : మండలం, చిల్లపేట రాజాం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఆళ్ల సూరమ్మ మరియు చిల్లా యర్రయ్య రెడ్డి ఇటీవలే స్వర్గస్తులయ్యారు. వారి కుటుంబ సభ్యులను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిమిడి కళా వెంకటరావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడుతో పాటు ప్రధాన కార్యదర్శి, మండల ముఖ్య నాయకులు, వివిధ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు జాబితా విడుదల

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పలాస మండలం రెంటికోట గ్రామానికి చెందిన రైతుల ఖరీఫ్ పంటకు సంబంధించి పంట నమోదు జాబితాను శనివారం పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ తిరుమలరావు, విఆర్‌వో ప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెంటికోట పరిధి ఖరీఫ్ సీజన్‌లో పంటలకు సంబంధించి జాబితాను పరిశీలన కోసం సచివాలయంలో అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతులు తమ వివరాలను తెలుసు కోవాలని కోరారు. లోటుపాట్లు ఎమైనా ఉంటే ఈ నెల 29వ తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలని రైతులను కోరారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది చందన, లావణ్య, వసంతి, నారాయణమ్మలు పాల్గొన్నారు.

పంట నమోదు వివరాలు ప్రదర్శన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: 2023 ఖరీఫ్ కు సంబంధించి పంట నమోదు వివరాలను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరుగుతుందని శ్రీకాకుళం సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బి.రజిని తెలిపారు. శనివారం శ్రీకాకుళం రూరల్ మండలం భైరి గ్రామ రైతు భరోసా కేంద్రంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఖరీఫ్ పంటలకు సంబంధించిన పంట నమోదు వివరాలను సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రంలో జాబితాను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట నమోదుపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 29 వ తేదీ లోపల తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.ఉషాకుమారి, ఏఈఓ జె. ఎరుకునాయుడు, విఎఎ ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏనుగుతల సూర్యం

విశాలాంధ్ర-పాతపట్నం : నియోజకవర్గం తెంబూరు సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు రెడ్డి శాంతి ఆదేశాల మేరకు తెంబూరు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ ఏనుగుతల సూర్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవారి బతుకులు వెలుగులు నింపుతున్న జగన్మోహన్ రెడ్డి వైద్యాన్ని పేదవాని గడపకు చేర్చుతున్నారని, ఈ చక్కటి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరుచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల ఎంపీపీ ప్రతినిధి దొర పార్వతీశం, స్థానిక సర్పంచులు బెనియ వెంకటరమణ, పెద్ద లక్ష్మం పురం సర్పంచ్ ఉమామహేశ్వరరావు, సరియాపల్లి సర్పంచ్ అన్నాజీరావు, ప్రభుత్వ అధికారులు వైద్య సిబ్బంది, ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపి... కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి

పలాసలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-పలాస : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని, కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరుతూ నవంబరు 8న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని విద్యార్థి యువజన సంఘ రాష్ట్ర నాయకులు ఎం.యుగంధర్, ఎం.వినోద్‌లు పిలుపునిచ్చారు. శనివారం పలాసలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో అఖిల పక్ష రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అనేక త్యాగాలతో విద్యార్థి యువజన నాయకులు 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమను మోడి ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడాన్ని నిరసిస్తూ జరుగుతున్న పోరాటం నవంబరు 8వ తేదీ నాటికి వెయ్యి రోజులు అవుతుందన్నారు. ఈ సందర్భంగా నవంబరు 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. లాభాలు వస్తున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ చేయాలని ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమ అనుబంధంగా ఇనుము, గనులు కేటాయించకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉపయోగ పడుతున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తితో విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యం చేస్తామన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని విభజనల చట్టంలో పేర్కొన్న హామీ ఇంత వరకు ఏ మాత్రం అమలు చేయలేదని తెలిపారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే లక్షలాది మందికి నిరుద్యోగులకు ఉద్యోగల అవకాశాలు వస్తాయని తెలిపారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నిధులు ఇవ్వకపోయినా నూతన పరిశ్రమలు ఏర్పాటు వంటి విభజన హామీలు అన్నిటిపై నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రంలోని బిజెపి నేతలు మోడిని ఎందుకు అడగడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పెద్దలు నిద్ర నటిస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. కేసుల భయంతో మోడి ముందు మోకరిల్లుతున్నారని భయ పెట్టారు. రాష్ట్ర విభజన హామీల్లో ప్రధానమైన కడప ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రం ఒక్క పైసా కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గు చేటన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కడప ఉక్కు పరిశ్రమ కోసం రెండుసార్లు భూమిపూజ చేసిన ఆచరణలో పురోగతి లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి స్థానిక యువతీకి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం విద్యార్థి క్రీ/శరుణ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. నవంబరు 8వ తేదీ వరకు జిల్లాలో అన్ని మండలాలు, నియోజకవర్గ కేంద్రాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు, పత్రికా సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. నవంబరు 8వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు జరిగే బంద్‌కు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపే సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు చాపర వెంకటరమణ, చాపర వేణుగోపాల్, సిపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ నాయకులు వంకల మాధవరావు, సిపిఎంఎల్ లిబరేషన్ నాయకులు మద్దిల రామారావు, బాలకృష్ణ, ప్రజాసంఘ నాయకులు కుసుమ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, విఠల్, బడ్డ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు శ్యామ్, ఎస్సీ సెల్ మధు, సురేష్, తమ్ముడు వీర్రాజు, వైద్యులు జీవితేశ్వరరావు, జనసేన నాయకులు సుజాత పాండా, విద్యార్థి యువజన సంఘాల నాయకులు కొన్న శ్రీను, బోర వాసుదేవరావు, గుణశేఖర్, పవన్ మనీ, కైలాస్, కృష్ణలు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించి దాడి చేసిన వ్యక్తులపై అట్రాసిటీ నమోదు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తులసిపేట దళితులపై కులం పేరుతో దూషించి, దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పాల పోలారావు, యడ్ల గోపిలు డిమాండ్ చేశారు. శనివారం కోటబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత దళిత యువకుడ్ని సీపీఐ, దళిత, ప్రజా సంఘాల నాయకుల బృందం పరామర్శించింది. బాధితుడు ఎస్సీ మాల కులానికి చెందిన చిట్ట పవన్, గ్రామస్థుల వివరాలు ప్రకారం కోటబొమ్మాళి మండలం చిట్టియవలస పంచాయితీ పరిధి తులసిపేట గ్రామ దళితులకు కొండ ఫోరం బోకులో ముప్పై, నలభై యేళ్ళ క్రితం పందులు పెంపకం నిమిత్తం షెడ్లు నిర్మించి ప్రభుత్వం ఇచ్చింది. కొండకు ఆనుకొని ఉన్న పందులు షెడ్లు అందుకు నిలువెత్తు సాక్ష్యం. కొండకు ఆనుకొని ఉన్న జిరాయితీ స్థలం ఎనభై సెంట్లు చిట్టియవలస వెలమ కులానికి చెందిన వ్యక్తులు కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. పందులు పెంపకం కోసం నిర్మించిన షెడ్లు జిరాయితీ పొలం మధ్యలో రోడ్డు నిర్మాణం జరిగి సమీపంలో సచివాలయం నిర్మించడం జరిగింది. దీంతో భూమి విలువ అమాంతంగా పెరిగింది. ఎలాగైనా ప్రభుత్వ స్థలం జిరాయితీ పేరుతో ఆక్రమించాలని గత కొన్నేళ్ళుగా సదరు ఆసామీలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికి అధికార పార్టీకి చెందిన సర్పంచ్ సహాయ సహకారాలు పూర్తిగా ఉన్నాయి. రెవెన్యూ అధికారులు మారిన ప్రతీసారీ ఇదే తంతు. సర్వే చేయడం దళితులకు, వెలమ కులానికి చెందిన వందాన వెంకట రమణ, శ్రీను కుటుంబాలకు మధ్య వివాదం జరగడం ఆ తరువాత సద్దుమనగడం పరిపాటిగా మారింది. పందుల షెడ్లు చుట్టూ ఉన్న స్థలంలో గడ్డి మందు స్ప్రే చేయడంతో వివాదానికి ఆజ్యం పోసారు. విషయం తెలుసుకున్న దళిత కుటుంబాలకు చెందిన వ్యక్తులు నిలదీయడంతో కులం పేరుతో దూషించి దాడి చేసినట్లు, ఆ దాడిలో చిట్ట పవన్ తీవ్రంగా గాయాలపాలై ఆసుపత్రిలో ప్రథమ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, జిల్లా నాయకులు చిక్కాల గోవిందరావు, చింతు యర్రయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పాల పోలారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి, ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు తదితరులు కోటబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ కులం పేరుతో దూషించి, దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఆగ్రకుల దౌర్జన్యకారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భాధితల వద్ద స్టేట్మెంట్ రికార్డు చేసి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు నిమిత్తం టెక్కలి జిల్లా ఆసుపత్రికి వైద్యులు సిఫార్సు మేరకు పోలీసులు బాధిత దళిత యువకుడ్ని తరలించారు.

వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

- జ్ఞానం అనేది ఎవరు దొంగిలించలేనిది
- జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం అని ఆది కవి, మహా కవి అని వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ కొనియాడారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి వాల్మీకి జయంతి ఉత్సవాలలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని చరిత్రే చెప్తోందని, ఈ రోజు మనం వాల్మీకి జయంతిని ఎందుకు మనం రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని చూస్తే మహనీయులు వారి జీవితాన్ని మనం ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలన్నారు. అందుకే వారిని మనం స్మరించు కుంటున్నమన్నారు. రామాయణంలో దాదాపు ఇరవై నాలుగు వేల శ్లోకాలు రాశారని, తన చుట్టూ పుట్టి పెరిగిన తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడు అందుకే వారు వాల్మీకి అయ్యారని తెలిపారు. అందరూ వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు జాయింట్ కలెక్టర్ వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ వాల్మీకి సంఘ నాయకులు పి చంద్రపతి రావు, దేవ భూషణ రావు, నారాయణరావు, త్రినాథరావు, రంగజీ దేవ్, గణపతాచారి, భాగ్య చంద్ర యాదవ్, రాంబాబు, నాగరాజు, వెంకటేశ్వర రావు, లక్ష్మి నారాయణ, శ్రీనివాసరావు, శంకరరావు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : మహర్షి వాల్మీకి వారి జీవితం నేటికీ ఎంతో ఆదర్శనీయమని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక కొనియాడారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహర్షి వాల్మీకి

జయంతి పురస్కరించుకొని వాల్మీకీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్ర ఒక్కసారి స్మరించుకోవలసిన తరుణమిదని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి సమాజానికి అందించిన మహా కావ్యం రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలు పెంపొందించుకోవాలని ఎస్పి కోరారు. ఈ జయంతి వేడుకలలో అదనపు ఎస్పీ టి.పి. విఠలేశ్వరరావు,డీఎస్పీలు కె. బాలరాజు,వై శ్రుతీ. జి. నాగేశ్వర రెడ్డి, డి. బాల చంద్ర రెడ్డి, జివి ప్రసాద్,వాసు దేవ్, విజయ కుమార్, ఏ.ఓ.గోపి నాథ్, జిల్లా వ్యాప్తంగా ఉన్న సిఐలు, ఆర్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జైల్లో ఉన్నా బుద్ధి మారని చంద్రబాబు... !

- ఇంకా కోర్టులను మేనేజ్ చేయాలనే తపన
- న్యాయమే అంతిమంగా గెలుపు... - నిన్న హైకోర్టులో చతికిలబడ్డ చంద్రబాబు
- వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్



విశాలాంధ్ర-ఆమదాలవలస : సుమారు 50 రోజులగా జైల్లో ఉన్నా చంద్రబాబు తన వక్రబుద్ధిలో ఎటువంటి మార్పు లేదని, ఈ విషయం నిన్న హైకోర్టులో బెయిల్ పిటీషన్ విషయంలో మరోసారి బయట పడిందనీ, చంద్రబాబు ఎల్లకాలం వ్యవస్థలను మేనేజ్ చేయలేరని అంతిమంగా న్యాయ మే గెలుస్తుందని వైఎస్ఆర్సిపి ప్రచార విభా గం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం ఆమదాలవలసలోగల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నిన్న హైకోర్టులో చంద్ర బాబు మధ్యంతర అత్యవసర బెయిల్ పిటిషన్ జస్టిస్ జ్యోతిర్మయి బెంచ్ దగ్గర నుండి తప్పించాలని ఇప్పటివరకు ఎటు వంటి సంబంధంలేని జీవియల్ మూర్తి అన్న ఒక న్యాయవాదితో చంద్రబాబు పిటీషన్ కు వకాలత్ వేయించి, విలువలకు కట్టుబడిన జస్టిస్ జ్యోతిర్మయి తో "నా ట్ బిఫోర్ మి" అని చెప్పించు కుని, వెకేషన్ జడ్జీ లుగా ఉన్న మిగతా ఇద్దరు జడ్జీలు అయిన జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ అడుసుమిల్లి రవీంద్ర బాబు బెంచ్ లకు చేర్చాలనే చంద్రబాబు తపన చూస్తే చంద్రబాబు వ్యవస్థలను ఎంతలా మేనేజ్ చేయాలని చూస్తారో అర్థం అవుతుందని, సుమారు 50 రోజులుగా జైల్లో ఉన్నా చంద్రబాబు బుద్ధిలో కనీస మార్పు కూడా రాలేదని రవికుమార్ అన్నారు. జస్టిస్ జ్యోతిర్మయి ఎవరి ముందు ఉంచాలనే విషయాన్ని చీఫ్ జస్టిస్ ముందు సోమవారం పెట్టాలనీ హైకోర్ట్ రిజిస్ట్రీని ఆదేశిస్తే అప్పుడు సిద్దార్థలూత్రా మరియు దమ్ములపాటి శ్రీనివాస్ లు ఇప్పుడే వెకేషన్ బెంచ్ ముందే విచారించాలని పడిన తాపత్రయం చూస్తే ఇందులో దాగి ఉన్న కుట్రకోణం అర్థం అవుతుందని రవికుమార్ అన్నారు, అయినా అంతిమంగా న్యాయమే గెలుస్తుందని నిన్న హైకోర్టు ఉదంతంతో నిరూపణ జరిగిందని రవికుమార్ అన్నారు. వ్యవస్థల్లో ఇంకా ఎంతమంది చంద్రబాబు కోవర్టులు ఉన్నా ఇక చంద్రబాబు పప్పులు ఉడకవని, చంద్రబాబు తన శేష జీవితాన్ని ఇక జైల్లోనే గడపాల్సి ఉంటుందని చింతాడ రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ పైడి రామారావు, అన్నెపు క్రిష్ణ, రామ్మో హన్, రాజశేఖర్, సంతోష్ తదితరులు పాలన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్ పి జి ఆర్ రాధిక అన్నారు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఎచ్చెర్ల లోనే సాయుధ పోలీసు కార్యాలయం ఆవరణలో మెడి కవర్ ఆసుపత్రి సహకారంతో పోలీసు సిబ్బందికి వైద్య పరీక్షలను అలాగే శ్రీకాకుళం సర్వజన పత్రికలో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు పోలీసు సిబ్బంది ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఆరోగ్యం సక్రమంగా ఉన్నట్టయితేనే విధులు పూర్తిస్థాయిలో నిర్వహించగలమని చెప్పారు ఇటువంటి వైద్య శిబిరాలను సబ్ డివిజన్ స్థాయిలో నిర్వహిస్తామన్నారు పోలీసు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని వీరికి ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి టిపి వేటలేశ్వర రావు పోలీస్ యూనిట్ వైద్యులు సిహెచ్ విజయకుమార్ ఆర్ఐలు ఉమామహేశ్వరరావు డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు పదేళ్లుగా ఎంపీ చేసిన అభివృద్ధి ఏమిటి!

మంత్రి డా.సీదిరి చేసిన అభివృద్ధి చూపిస్తాం!
బహిరంగ చర్చకు రాగలరా.. టీడీపీ కి వైసీపీ సవాల్..!

విశాలాంధ్ర-పలాస : జిల్లాకు పదేళ్లుగా ఎంపిగా కొనసాగుతున్న కింజరాపు రామ్మోహన్ నాయుడు జిల్లా కు చేసిన అభివృద్ధి ఏమిటో ఒక్కటైనా చెప్పగలవా, వైకాపా నాలుగున్నర ఏళ్ల పాలనలో రెండేళు కరోనా కాలం పోతే మిగిలిన రెండున్నర ఏళ్లలో రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు చేసిన అభివృద్ధి ఏమిటో కళ్లకు కట్టినట్లు చూపించగలమని బహిరంగ చర్చకు రాగలవా అని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు. వైకాపా నాయకులు గుజ్జు జోగారావు. శిషుగోపి, సనపల సింహాచలంలు ప్రశ్నించారు. శనివారం ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ పదేళ్లలో రైల్వే స్టేషన్లో కుర్చిలు ఏర్పాటు చేయడమే నీవు చేసిన అభివృద్ధి అని. మంత్రి డా. సీదిరి అప్పలరాజు 200 కోట్లతో కిడ్నీ రీసెర్చి సెంటర్. 700 కోట్లతో శుద్ధజలాల వాటర్ ప్లాంట్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆధారాలతో చూపిస్తామని చర్చకు రాగలరా అని ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు అందించామని, పేదలందరికి ఇళ్ల పట్టాలు అందించడం జరిగిందన్నారు. మీ గత పాలనలో బిజెపితో పొత్తు ఉండి 21 కేంద్ర విద్యాసంస్థలు మంజూరు కాగా ఎంపిగా నీవు ఉండి జిల్లా కు ఒక్కటైనా తెచ్చుకోగలిగావా అని ప్రశ్నించారు. నేడు అభివృద్ధి, నీటిపై రాజకీయం చేస్తున్నారని లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి పలాసకు నీరు అందకుండా చేస్తుంటే, ఇక్కడ అప్పటి ఎమ్మెల్యే దృతరాష్ట్రుడి పాత్ర పోషించారని రైతాంగ మదిలో ఎప్పటికీ దోషులుగా గౌతు, కింజరాపు కుటుంభాలు మిగిలిపోతాయని ఆరోపించారు. నీ పదేళ్ల ఎంపి పాలనలో ఇచ్ఛాపురం వరకు వంశధార నీరు అందించాలనే బాధ్యత నీకు లేదా అని ప్రశ్నించారు. నేడు ఈ సమస్యను మంత్రి డా. సీదిరి సిఎం దృష్టికి తీసుకువెళ్లడంతో దానిపై ప్రణాళికలు సిద్ధమయ్యాయని అన్నారు. సూదికొండ, నెమలికొండ ఆక్రమణలు అని గగ్గోలు పెడుతున్నారని ఎవరి హాయాంలో ఆక్రమణలు ప్రారంభమయ్యాయని అక్కడి స్థలాలు ఎవరి కబంధహస్తాలలో ఉన్నాయో మీకు తెలుసా అని ప్రశ్నించారు. అక్రమణలు తొలిగించడానికి సిద్ధపడితే రండి ఎవరి అక్రమణలు అయినా తొలిగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు. తిత్లీ తుపాన్లో 250 ఇళ్లు కూలిపోయాయని అప్పటిలో రైల్వే అధికారులు పరిశీలించి ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారని, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలలో రైల్వే శాఖ సహకారంతో ఒక్క ఇళు నిర్మించలేని అసమర్థత ఎంపివి నీవు కాదా అని ప్రశ్నించారు. మీ పాలనలో వెనుకబడిన నియోజవర్గాలకు కేంద్రం ఇచ్చిన గ్రాంట్ ఎక్కడ పెట్టి అభివృద్ధి చేశారా చెప్పగలరా అని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి సిద్దిరి చేపడుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక అవాక్కులు చవాక్కులు పేలుతూ చవకబారు ఆరోపణలకు చేస్తున్నారని దుమ్ము ధైర్యం ఉంటే మీ పాలనలో మా పాలనలో చేసిన అభివృద్ధి బేరేజు వేసుకొని చూపిస్తాం తేది, సమయం మీరే నిర్ణయిస్తే చర్చకు రావడానికి తాము సిద్ధంగా ఉన్నామని. అలా కాకుండా లేనిపోని ఆరోపణలు. నిందలు మంత్రిపై వేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు డబ్బీరు భవాని, బళ్ల శ్రీను. బమ్మిడి సంతోష్ లు పాల్గొన్నారు.

నవంబర్ 10న చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించు చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష నవంబర్ 10వ తేదీన నిర్వహించటం జరుగుతుందని స్థానిక మండల విద్యాశాఖాధికారులు ఎస్. అప్పలరాజు, ఎల్.వి. ప్రతాప్‌లు అన్నారు. వీరు శనివారం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయ అవరణలో చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను అవిష్కరించారు. అనంతరం వీరు మాట్లాడుతూ మండలంలోగల అన్ని యాజమాన్యాలలో గల 8,9,10వ తరగతి విద్యార్థులచే చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష నిర్వహించి శాస్త్రీయ దృక్పదాన్ని కలిగించవలసినదిగా ప్రధానోపాధ్యాయులను సూచించారు. అలాగే జనవిజ్ఞాన వేదిక జిల్లా అద్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుంచి చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నామని ఈ యేడాది కూడా పాఠశాల స్థాయిలో నవంబర్ 10న, మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో 2024 సంవత్సరం జనవరి 27, 28వ తేదీలలో ఈ ప్రతిభా పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవివి నాయకులు సామ సంజీవరావు, ఆర్. నీలకంఠేశ్వరరావు, తంగి రవణమూర్తి, డి. గణపతిరావు, జి. నారాయణరావులు పాల్గొన్నారు.

ఖరీఫ్ పంట నమోదు ముసాయిదా జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర-సోంపేట : రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ 2023 పంట నమోదు ముసాయిదా జాబితా ప్రదర్శనను వివిధ పంటలు సాగు చేసి ఇది వరకే నమోదు చేసు కున్న రైతులు తమ వివరాలు పరిశీలించు కోవాలని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహన్‌రావు సూచించారు. సామాజిక తనిఖీ గ్రామ సభల్లో భాగంగా పలాసపురం, బారువ రైతు భరోసా కేంద్రాల్లో పాల్గొన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా, వైఎస్సార్ సున్నావడ్డీ, కనీస మద్ధతుధర వర్తిస్తాయని మండల వ్యవసాయ అధికారి సూచించారు. పలాసపురం కార్యక్రమంలో సోంపేట మండలంజిల్లా ప్రాదేశిక సభ్యురాలు తడక యశోద ముఖ్యఅతిథిగా పాల్గొనగా గ్రామ సర్పంచ్ తడక జోగారావు అలాగే బారువలో వైస్ మండల పరిషత్ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయకులు జీవిత, పవిత్ర, లోలాక్షి, గ్రామ రెవెన్యూ అధికారులు చంద్రకళ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మంత్రి డా.సీదిరి హయాంలోనే పలాస నియోజకవర్గ అభివృద్ధి

ఎంపీ రామ్మోహన్ వ్యాఖ్యలను ఖండించిన మందస ఎంపిపి దానయ్య

విశాలాంధ్ర-మందస : రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు హయాంలోనే పలాస నియోజకవర్గం ఎన్నడూలేని విధంగా అభివృద్ధి చెందిందని మందస ఎంపిపి డొక్కరి దానయ్య కొనియాడారు. శనివారం మందస లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివారు భూములకు సాగునీరు అందివ్వలేదని మంత్రి అప్పలరాజుపై ఎంపీ రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం నాయకురాలు గౌతు శిరీష లు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండించారు. శివారు భూములకు సాగునీరు అందివ్వకపోవడానికి కారణం తరతరాలు నుండి రాజకీయాలు చేస్తున్న మీరవుతారా..? నాలుగు సంవత్సరముల నుండి రాజకీయం చేస్తున్న మంత్రి అప్పలరాజు అవుతారా..? అని ప్రశ్నించారు. శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని దుయ్యబట్టారు. మందస ఎంపీపీగా తాను చేసిన పనులను కూడా ఒక ఎంపీగా జిల్లాలో ఎక్కడైనా చేశారా..? అని ఛాలెంజ్ విసిరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడం జరుగుతుందని, అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి దల్లి.జానకి రావు, మందస మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి సిహెచ్ లక్ష్మణమూర్తి, వీజీపురం కుంటి కోట సర్పంచులు కర్రి గోపాలకృష్ణ, వైకుంఠ రావు, మందస పట్టణ అధ్యక్షులు సిందిరి జగన్, పిఎసిఎస్ అధ్యక్షులు సొర్ర ధిల్లేశ్వర్‌రావు, సేనాపతి కిషోర్ కుమార్, బత్తిన లక్ష్మణరావు, మద్దిల రామారావు, దున్న హరికృష్ణ, దువ్వు జగదీష్, కోటేశ్వరరావు, హరి పాల్గొన్నారు.

సువర్ణపురంలో డిబేట్ పోటీలు

విశాలాంధ్ర-సోంపేట : మందస మండలంలోని సువర్ణపురంలో యువకులపై స్మార్ట్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై జరిగిన డిబేట్ పోటీలో పాల్గొని ప్రథమస్థానం పొందడంతో పాటు ప్రశంసాపత్రకం, షీల్డ్ మరియు 3వేలు నగదు బహుమతిగా పొందిన 9వ తరగతి విద్యార్థి సుబుద్ధి చందును, అతనికి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయుడు ఎస్. శివసుబ్రమణ్యంను బేసి రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.శ్రీనివాస రావు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని అభిలాషించారు.

ఆరోగ్య సురక్షలో దీర్ఘకాలిక వ్యాధులకు మెరుగైన చికిత్స

మాజీ కేంద్ర మంత్రి, వైకాపా నాయకురాలు కృపారాణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ఆరోగ్యపరమైన వివిధ రకాల పరీక్షలు చేస్తూ, దీర్ఘకాలిక వ్యాధులకు మెరుగైన చికిత్స కొరకు ఆరోగ్యశ్రీ ఆసుపత్రిలకు సిఫారసు చేయట మొదలగు సేవలు ప్రతి కుటుంబానికి అందించే విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని మాజీ కేంద్రమంత్రి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు డాక్టర్ కిల్లి కృపారాణి అన్నారు. అమె శనివారం మండలంలోగల గంగరాం గ్రామపంచాయతీలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆద్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం ప్రతి గ్రామంలో పేద ప్రజలకు అందుబాటులో ఈ సురక్ష క్యాంపుల ద్వారా వేలాది మందికి కార్పొరేట్ డాక్టర్లు వైద్య సేవలు అందజేస్తున్నారని, వారి సేవలను కొనియాడారు. ఈ క్యాంపులో 630 మందికి ఓపి హాజరవ్వగా 415 మంది స్త్రీలు, 215మంది పురుషులు హాజరయ్యారని వీరికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని సర్పంచ్ పేడాడ జోత్న వెంకటరావులు అన్నారు. అలాగే ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి పరిశీలించారు అలాగే అంగన్వాడీ ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, కవిటి రామరాజు, ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్. మధు, ఈవోపీఆర్‌డీ బొడ్డేపల్లి రామారావు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - నందిగాం: మండలం జద్యడ గ్రామానికి చెందిన రకోటి రామయ్య(57) శుక్ర వారం 12:30 గంటల ప్రాంతంలో పొలానికి తీసుకు వెళ్లిన గడ్డి మందును తాగి రెండున్నర గంటల ప్రాంతంలో తన ఇంటికి వచ్చి అపస్మారక స్థితిలో పడి ఉన్న భర్తను చూసి దగ్గరకు తన భార్య శకుంతల వెళ్లి నోటి నుండి దుర్వాసన గమనించి వెంటనే దగ్గర్లో ఉన్న తన మరిదికి చెప్పి 108కి ఫోన్‌చేసి సదర అంబులెన్స్‌లో టెక్కలి జిల్లా ఆసుపత్రికి వచ్చేసరికి మార్గమధ్యంలో మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. వర్షాభావ పరిస్థితులు కారణంగా కౌలుకు తీసుకున్న పొలంలో వరి పంట ఎండిపోయిందని మనస్థాపానికి గురై గడ్డి మందు తాగారు అనే గ్రామస్తులు తెలియ జేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదానం మరో ప్రాణం కాదుపాతుంది

కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-పలాస : రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో పోలీసు వారోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని డిఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏడాదిలో రెండుసార్లు రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. వారిచ్చిన రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తులకు ప్రాణాలను నిలబడుతుందన్నారు. ఈ శిబిరంలో 57 మంది రక్తదానం చేశారు. అనంతరం సుమారు 220 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో కాశీబుగ్గ ఇన్‌చార్జీ సి.ఐ రవిప్రసాద్, కాశీబుగ్గ ఎస్.ఐ ఖాధర్ భాషా, వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ రాజేష్‌కు ఐతమ్‌లో ఘన సన్మానం

విశాలాంధ్ర-టెక్కలి : జెఎన్టియు గురజాడ విజయనగరం యూనివర్శిటీ సిండికేట్ మెంబర్ గా టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బి.రాజేష్ ను నియమిస్తూ ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేయడంపై కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వినాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సాంకేతికాభివృద్ధికి యూనివర్శిటీ స్థాయిలో కృషి చేయాలన్నారు. గతంలో డాక్టర్ బిఆర్అంబేద్కర్ యూనివర్శిటీ పాలక మండలి సభ్యులుగా భాధ్యతలు చేపట్టిన అనుభవంతో విద్యాభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు. ఐతమ్ ప్రొఫెసర్ జెఎన్టియుజివి యూనివర్శిటీ పాలక మండలి సభ్యులుగా ఎంపిక కావడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అభినందించారు. సన్మాన సభలో డీన్లు డాక్టర్ డి.విజయ్ కుమార్, డాక్టర్ బి.వి.రమణ,డాక్టర్ డి.ఆజాద్, డాక్టర్ సి.హెచ్ రమేష్, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.జయమన్మధరావు, డాక్టర్ డి. యుగంధర్, పలువురు హెచ్ఒడిలు అధ్యాపకులు పాల్గొన్నారు.

శాశ్వత లోక్ అదాలత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ జి.జ్ఞాన సువర్ణరాజు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖాధికారులందరూ ప్రజా సేవకులని, కావున ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి అధికారి కృషిచేయాలని శాశ్వత లోక్ అదాలత్ (ప్రజా ప్రయోజన సేవలు) చైర్మన్ జి.జ్ఞాన సువర్ణరాజు జిల్లా అధికారులకు సూచించారు. శాశ్వత లోక్ అదాలత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హై లెవెల్ కమిటీ సమావేశం శనివారం న్యాయ సేవా సదన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ జి.జ్ఞాన సువర్ణరాజు మాట్లాడుతూ ప్రజా ప్రయోజన సేవలకు భంగం వాటిల్లితే, ఆ వ్యక్తి శాశ్వత లోక్ అదాలత్ ను ఆశ్రయించవచ్చన్నారు. ఆ విధంగా వచ్చిన కేసులను శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ తీర్మానించి, సమస్యను బట్టి సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీచేయడం జరుగుతుందని, సమస్య లేకుంటే ఆ కేసును ముగించడం జరుగుతుందని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ ద్వారా అందిస్తున్న సేవలు గురించి ప్రజల్లో సరైన అవగాహన లేదని, ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో కేసులు చేయడానికి ఎటువంటి ఫీజులు చెల్లించ నవసరం లేదని చెప్పారు. ఎటువంటి కేసులనైనా కేవలం రెండు నెలల్లో పరిష్కార మవుతుందని, సివిల్ కోర్టుల్లో మాదిరిగా ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన అవసరం ఉండబోదని స్పష్టం చేశారు. ఇరువర్గాల వాదనలతో సమస్య పరిష్కారం కాబడు తుందని వివరించారు. ఇటువంటి వ్యవస్థ పట్ల అధికారులు మరింత శ్రద్ధ వహించి, ఆయా శాఖాధికారుల నుండి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. శాశ్వత లోక్ అదాలత్ సేవల వివరాలు ప్రతి కార్యాలయంలో నోటీస్ బోర్డులో అందరికీ కనబడేలా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఉప వైద్య ఆరోగ్య అధికారిణి డా.బి.అనురాధ, ఉప విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య, తపాలశాఖ కె.సి. పాత్రో, విద్యుత్ శాఖ ప్రతినిధి ఎల్.సి.హెచ్ పాత్రుడు, సంబంధిత శాఖల అధికార ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ నేతృత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ అణ గారిన వర్గాలకు అండగా నిలుస్తుందని వై.సి.పి క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించగా పలువురు పాస్టర్లు సమస్యలను వివరిస్తూ వినతి పత్రాలను అందజేసారు. అన్ని మండల్లాల్లో నీటి సదుపాయాలతో కూడిన బరియల్ గ్రౌండ్ల నిర్మాణం జరిపించాలని కోరారు. క్రిస్టియన్ల సమస్యలను అధికారులు, పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్ళి తన శక్తివంచన లేకుండా పరిష్కా రానికి కృషిచేస్తానని అన్వేష్ హామీ ఇచ్చారు.

పలు కుటుంబాలను ఎంపీ రామ్మోహన్‌నాయుడు పరామర్శ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కేంద్ర రామ్మోహన్ నాయుడు శనివారం సంతబొమ్మాళి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. దండు గోపాలపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు మాతృమూర్తి, బెండి అరుణ్ కుమార్ అమ్మమ్మ ఆరంగి చెల్లెమ్మ ఇటీవికాలంలో. మృతి చెందటంతో, ఆ కుటుంబ సభ్యులను ఎంపీ రామ్మోహన్ నాయుడు పరామర్శించారు. వసంతరావు కుటుంబాన్ని ఓదార్చారు. అలాగె దండుగోలపురంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అలాగే బోరుభద్ర, జొన్నలపాడు తదితర గ్రామాల్లో ఇటీవల కాలంలో మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించి, ఆయా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎంపీ రామ్మోహన్ నాయుడుతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, మాజీ సర్పంచ్ కుచెట్టి. కాంతారావు, ఎంపీటీసీ మెండ త్రినాధరావు (సాయిరాం), కుచెట్టి భానుప్రకాష్, పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసి లు, తెలుగుదేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు ఉన్నారు.

కంచిలి మండలంలో పెద్దపులి కలకలం

- మండపల్లి పంచాయతీ పరిసరాల్లో పులి అడుగులు గుర్తించిన అటవీశాఖ అధికారులు
- ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచన

విశాలాంధ్ర-సోంపేట : కంచిలి మండలంలోని మండపల్లి పంచాయతీ పరిధిలో గల బంజరినారాయణపురం, అమ్మవారిపుట్టుగ, మండ పల్లి పరిసర గ్రామాల్లో పెద్దపుల్లి సంచరిస్తున్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తుండడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం జిల్లాకు చెందిన అటవీశాఖ అధికారు బంజరి నారాయణపురం, అమ్మవారిపుట్టుగ, మండపల్లి పరిసర ప్రాంత పొలాల్లో పరిశీలించారు. జిల్లా అటవీశాఖ అధికారిని నిషాకుమారి, కాశీబుగ్గ రేంజ్ ఆఫీసర్ మురళీకృష్ణనాయుడు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఐ.రాము, సిబ్బందితో కలిసి పొలాల్లో స్థానికులు తెలిపిన పులి అడుగుజాడలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పొలాల గట్లపై పరిశీలించిన అడుగు జాడలను బట్టి అది పెద్దపుల్లి అయ్యి ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. పెద్దపులి పాదముద్రల కొలతలతో, పొలాల్లో దొరికిన పాదముద్రల కొలతలకు పోలి ఉండడం ఈ అంచనాలకు వస్తున్నట్లు తెలిపారు. ఇటీవల పలాస పరిసర ప్రాంతాల్లో పులి సంచరించినట్లు పలువురు తెలిపిన నేపథ్యంలో ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. శుక్రవారం అర్ధరాత్రి పులి పరిసర గ్రామాల్లో సంచరించినట్లు చెబుతున్నప్పటికీ గ్రామస్తులు ఎవరు పులిని చూడలేదని తెలిపారు. అయినప్పటికీ ప్రజలు ఎవరు సాయంత్రం తర్వాత ఒంటరిగా బయటకు వెళ్లకూడదని పొలాలకు వెళ్లే సమయంలో సైతం

అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పులి సంచారానికి సంబంధించి ఏదైనా ఆచూకీ తెలిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. పరిసర గ్రామాల్లో పులి సంచారం గురించి తెలియడంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమయ్యాయి. కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని జీవి దాడిలో లేగదూడలు చనిపోయిన నేపథ్యంలో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని ప్రజలంతా కోరుతున్నారు.

మండలంలో పలువురిని పరామర్శించిన తేజేశ్వరరావు

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం రతనాల పేట వీధికి చెందిన శాసనపురి రామ్మోహన్ రావు భార్య కీ.శే. శాసనపురి వెంకటరత్నం ఇటీవల మరణించారు. ఆ కుటుంబ సభ్యులను శనివారం సిరిపురం తేజేశ్వరరావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం పాతపట్నం మండలం లాబర గ్రామానికి చెందిన కీ.శే. ధర్మాన హిమగిరి నాయుడు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మాన వరప్రసాద్, బైపోతు రాజేష్, గేదెల శ్రీకాంత్, సురవరపు ప్రసాద్, సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు మరియు మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

అంతిమ విజయం టీడీపీదే : ఎంపీ రామ్మోహన్‌నాయుడు

విశాలాంధ్ర-సోంపేట : అధికార వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఎన్నికుట్రలు, కుతంత్రాలు పన్నినా మరికొద్ది రోజుల్లో అంతిమ విజయం తెలుగుదేశం పార్టీకే వరిస్తుందని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పునరుద్ఘాటించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సాధారణ సమావేశం సోంపేటలో శనివారం స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో విధ్వంసకర పాలనతో రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజలు సహనంతో ఉన్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడెప్పుడా అంటూ ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలుగుదేశం పార్టీకి అధికారం అందించాలన్న ఆతృతతో ఎదురు చూస్తున్నారని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జగన్ పరిపాలన కక్ష సాధింపులకే పరిమితమైందని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షాలను అణగదొక్కి ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ జైళ్లలో అక్రమ నిర్భందాలకు ఇస్తున్న ప్రాధాన్యం ప్రజా సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి ఎన్నాళ్లు బంధించినా వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీకి దక్కడం ఖాయమని అన్నారు.

అన్ని రంగాల్లోను విఫలం : ఎమ్మెల్యే అశోక్... రాష్ట్ర ప్రభుత్వం గడచిన నాలుగున్నరేళ్ల పాలనలో అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ రంగం తీసుకున్నా అభివృద్ధి శూన్యం తప్పా అభివృద్ధి జాడలు ఎక్కడా లేవని అన్నారు. దోపిడీలకు, దౌర్జన్యాలకు, అక్రమ కేసుల మించి రాష్ట్రంలో చెప్పుకోవడానికి ఏమీ లేదని దుయ్యబట్టారు. గతంలో వైఎస్ జగన్ లాంటి పరిపాలన దేశంలో ఎవరూ చూసిన దాఖలాలు లేవని ప్రజలు విసిగి వేసారిపోయారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజానీకానికి భవిష్యత్తు గ్యారెంటి తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. మరికొద్ది నెలలు టీడీపీ శ్రేణులు ఓపికగా ఉండాలని ఎన్నికలు ఏ క్షణంలో జరిగినా భారీ మెజార్టీతో టీడీపీ ప్రభుత్వ స్థాపన ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, సోంపేట, కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాద భీమా చెక్ అందజేసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని లండారి పుట్టుగ గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు నర్తు జోగారావు కు ప్రమాద బీమా చెక్ శనివారం జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్, ఇచ్ఛాపురం జనసేన ఇన్చార్జ్ దాసరాజు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న జనసైనికులకు అనుకోని ప్రమాదం జరిగినప్పుడు వారి కుటుంబాలను ఆదుకునేందుకు చేపట్టిన మహోన్నత కార్యక్రమం క్రియాశీలక సభ్యత్వం అని అన్నారు. ఇందులో భాగంగా కవిటి మండలం లండారిపుట్టుగ గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు నర్తు జోగారావు కొద్ది రోజుల క్రితం ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ మేరకు ఇచ్ఛాపురం నియోజకవర్గానికి మొదటిసారిగా విచ్చేసిన జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ ఇచ్ఛాపురం జనసేనపార్టీ ఇంఛార్జి దాసరి రాజు,జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బైపల్లి ఈశ్వర్ రావు,రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా తో కలసి 50 వేల రూపాయల చెక్కును నర్తు జోగారావుకు అంద జేశారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ కార్యదర్శి పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ నీతి నిజాయతీ కలిగిన నాయకుడు, రాజకీయ వ్యవస్థలో నూతన మార్పులు తీసుకువచ్చి భావితరాల భవిష్యత్ మార్గదర్శి పవన్‌కళ్యాణ్ అని అన్నారు. వ్యవస్థలను, రాజకీయాలను భ్రష్టు పట్టించిన వైసీపీకి చరమ గీతం పాడాలంటే జనసేన-టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇచ్ఛాపురం జనసేన ఇంచార్జ్ దాసరి రాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకు పోయిందని, ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రజలు సమస్యలతో సతమత మవుతున్నారని, కిడ్నీ సమస్యలు పూర్తిగా నివారణ చేశామని వైసీపీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప వాస్తవానికి ఒక్క శాతం కూడా వారు చెప్పింది జరగలేదని అన్నారు. కిడ్నీ రోగులు పడుతున్న ఇబ్బందులు అధికార పార్టీ నాయకులకు తెలియవని తనతోపాటు వస్తే కిడ్నీ బాధితులు ఎంతమంది ఉన్నారో చూపిస్తానని ఎద్దేవా చేశారు. మొదటిసారిగా ఇచ్ఛాపురం విచ్చేసిన చంద్ర మోహన్‌కు జనసేన నాయకులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఎచ్చెర్ల జెడ్పీటీసీ అభ్యర్థి భూపతి అర్జున్ రాజు,కంచిలి మండల అధ్యక్షులు డొక్కరి ఈశ్వరరావు,జి. సిగడాం మండల అధ్యక్షులు, సర్పంచ్ మీసాల రవి కుమార్, టి.పైడి రాజు, వీర మహిళలు శైలజ, సరస్వతి,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు దుగాన దివాకర్, ఇచ్ఛాపురం ఐటీ విభాగం కోఆర్డినేటర్ కాళ్ళ దాలయ్య, మున్సిపాలిటీ వార్డు ఇన్‌చార్జ్ రోకళ్ళ భాస్కర్, అంగ సురేష్, జనసైనికులు పాల్గొన్నారు.

బలవర్ధకమైన ఆహారం ప్రతీ ఒక్కరికీ అవసరం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : బలవర్ధకమైన ఆహారం ప్రతీ ఒక్కరికి అవసరమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు అన్నారు. శనివారం పల్లిసారదిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ ను ఎంపీపీ ఉప్పరపెల్లి నీలవేణి మండల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు బాలింతలకు చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రాలు ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.గుడ్లు పాలు పప్పు ఎండు ఖర్జూరం చెక్కీలు లబ్ధిదారులకు అందుతున్నాయని అన్నారు. చిరుధాన్యాలలో ఎక్కువ పోషక పదార్థాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిన కుసుమకుమారి హేమంత్, మండల పరిషత్ ప్రత్యేక అహ్వానితుడు ఉప్పరపెల్లి ఉదయ్ కుమార్, మండల సచివాలయం కన్వీనర్ వడ్డీ కరుణాకర్, ఎంపిడిఓ ఈశ్వరమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ లత, డిప్యూటీ తహశీల్దార్ గిరిరాజ్, ఈఓ పి ఆర్ డి డి తిరుమలరావు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్ళను సంరక్షించుకోవాలి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : ప్రతి ఒక్కరూ తమ కళ్ళ ను సంరక్షించుకోవాలని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి వైసీపీ ప్రతినిధి పాలిన శ్రీనివాస రావు అన్నారు.శనివారం పల్లిసారదిలో నిర్వహించిన కంటి ఆరోగ్య శిబిరం ను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి ఆరోగ్యం కోసం ఆకుకూరలు తాజా పండ్లు ఎక్కువగా తీసుకోవాలి అన్నారు.టీవీ సెల్ ఫోన్లు కంప్యూటర్ వంటివి తదేకంగా చూడటం వలన కంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు డి తరకేశ్వర రావు మండల పరిషత్ ప్రత్యేక అహ్వానితుడు ఉప్పరపెల్లి ఉదయ్ కుమార్ సర్పంచ్ బత్తిన కుసుమ హేమంత్, మండల సచివాలయం కన్వీనర్ వడ్డీ కరుణాకర్మా,జీ ఎంపీటీసీ ఈశ్వర రావు, మాజీ సర్పంచ్ ధర్మారావు, ఎంపిడిఓ ఈశ్వరమ్మ డిప్యూటీ తహశీల్దార్ గిరిరాజు, ఈ ఓ పి ఆర్ డి డి తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శి అప్పారావు, అక్కుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దువ్వాడ దివ్య, విజయకుమార్ రెడ్డి వైద్య సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ కోనేరు నిధులు దుర్వినియోగంపై విచారణ జరపాలి

వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే ముత్యాలమ్మ కోనేరు (నెహ్రూపార్కు) అభివృద్ధి నిధుల దుర్వినియోగంపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని వాకర్స్క్లబ్ అధ్యక్షులు ప్రముఖ డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. శనివారం నిధుల ఖర్చులపై సమాచార హక్కు చట్టం అనుసరించి వివరాల కోసం మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్కు ధరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ పార్కుకు ఏ సంవత్సరంలో ప్రతిపాదనలు చేశారు.. దాని అభివృద్ధి అంచనా విలువ ఎంత..?, ఎంత ఖర్చు చేశారో వివరాలు తెలపాలని కోరారు. అలాగే 2009 నుంచి 2019, అలాగే 2019 నుంచి 2023 వరకు పార్కు అభివృద్ధికి నిధులు ఎంత కేటాయించారు.?, ఎంత ఖర్చు చేశారు..?, ఏ సంస్థకు కాంట్రాక్ట్ పనులు అప్పగించారు..?, కాంట్రాక్ట్ పేరు, అగ్రిమెంట్ నకలు, ఎస్టిమేట్ కాఫీలు అందజేయాలని కోరారు.

డిగ్రీ కళాశాలలో వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాలలో శనివారం సంస్కృత విభాగం వారు విభాగ అధ్యక్షులు డాక్టర్. ఓ. రామారావు ఆధ్వర్యంలో మహాకవి మరియు ఆదికవి వాల్మీకి జయంతి ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ (ప్రభుత్వ పురుషుల కళాశాల, డాక్టర్ పి. సురేఖ పాల్గొని మాట్లాడుతూ శ్రీమద్రామాయణం (వాల్మీకి రామాయణం)లో ఉన్న నైతిక విలువలు గురించి వివరించి అవి అనుసరించవలసిందిగా కోరారు. ఇండియన్ నాలెడ్జ్ సిస్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అధ్యక్షోపన్యాసం చేసిన విభాగధ్యక్షులు డాక్టర్. ఓ. రామారావు మాట్లాడుతూ వాల్మీకి జీవన విధానం రామాయణం యొక్క ప్రాశస్త్రమును గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం సత్యనారాయణ, డాక్టర్ ఆర్.హరిత, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. ఆర్.శ్రీనివాసరావు పాత్ర, స్వాగతం పలికారు. డాక్టర్ సూరిబాబు (ఇంగ్లీష్), డాక్టర్ జైపాల్ (ఫిజిక్స్),ఎం శంకర్ (ఒరియా), శ్రీ చిరంజీవి (పాలిటిక్స్) తదితర అధ్యక్షులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతిపై ప్రేమ లేని వ్యక్తికి ప్రజల బాధలు ఏం అర్థమవుతాయి

తెలుగుదేశం నాయకులు ఎద్దేవా

విశాలాంధ్ర-టెక్కలి : ప్రకృతి పై ప్రేమ లేని వ్యక్తి ప్రజల్ని ఎలా ప్రేమించగలడని వాళ్ల బాధలు ఏం అర్థమవుతాయని పుట్టినరోజు వేడుకలకు చెట్లను నరకడం ఎంత వరకు సబవని తెదేపా నాయకులు ఎద్దేవా చేశారు. టెక్కలి పట్టణ ప్రకృతి పరిరక్షణలో భాగంగా నాటి తెలుగుదేశం అధికారంలో మంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన చెట్లను అధికార మదంతో తన పుట్టినరోజు వేడుకల ఫ్లెక్సీల ఏర్పాటు కోసం చెట్లను కొట్టించేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ వికృత చేష్టలను టెక్కలి తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా టెక్కలి పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ల గా ఎండల తాకిడికి ఎండిపోయిన మొక్కలకు కనీసం నీరు కూడా పొయ్యని నీవు ఈ రోజు నీ పుట్టిన రోజు వేడుకల ఫ్లెక్సీల కోసం పచ్చని చెట్లను నరుకుతావా అంటూ ప్రశ్నించారు. అలాగే పుట్టిన రోజు అంటే ఎవరైనా మొక్కలను నాటుతారు కానీ నీ జగన్ రెడ్డి రివర్స్ పాలనా లా పుట్టిన రోజు వేడుకలకు చెట్లను నరుకుతున్నావని, నీ తుగ్లక్ ముఖ్యమంత్రి పర్యటనల పేరుతో చెట్లను నరుకుతుంటే నీవు పుట్టిన రోజు వేడుకల కోసం చెట్లను నరుకుతున్నావని,తల్లి లాంటి పచ్చని చెట్లను నరికి నీ పతనానికి బీజం నాటుకుంటున్నావు అంటూ టెక్కలి తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్, మామిడి రాము, పోలాకి చంద్రశేఖర్, మల్ల బాలకృష్ణ, కోళ్ల కామేష్, కోరాడ రాంప్రసాద్, లైశెట్టి దుర్గారావు, ప్రఫుల్ల పరిడ, సోదిముడి కిరణ్ పాల్గొన్నారు.

బి.జె.పి పాలనలో సంక్షేమం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ఉన్నతికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బుద్దాల నిర్మల అన్నారు. శనివారం ఉజ్వల పథకం ద్వారా మంజూరైన గ్యాస్ కనెక్షన్లను మహిళలకు అందించారు. 80మంది శ్రీ సిద్ధ భైరవి గ్యాస్ ఏజెన్సీ వద్ద ఉజ్వల గ్యాస్ కనెక్షన్లను అందుకున్నారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా తెలుసుకుంటూ తోడుగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బి.జే.పి ప్రతినిధులు నీలవేణి, హేమ, విశ్వనాథం, క్రిష్ణవేణి, రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పలాసలో ఆర్డీవో సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస మండలంలో పలు ప్రాంతాల్లో శనివారం పలాస ఆర్డీవో భరత్ నాయక్ సుడిగాలి పర్యటన చేశారు. కాశీబుగ్గలో 200 పడకల ఆసుపత్రి, కిడ్నీ పరిశోధన కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను ఎంత వరకు వచ్చాయి ఇంకా ఎంత శాతం పనులు చేయాల్సి ఉంది తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలాస మండలం మాకన్నపల్లి సచివాలయంను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మాకన్నపల్లి, నీలావతి ప్రాంతాల్లో జరుగుతున్న రీసర్వేను పరిశీలించారు. మామిడిపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయనతో పాటు పలాస తహశీల్దార్ ఎల్ మధుసూదనరావు, సర్పంచ్ సైని దేసయ్య, ఆర్ఐ నిరంజన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామమందిరంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలోగల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామ శ్రీరామమందిరంలో శనివారం ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఆలయకమిటి సభ్యులు సనపల రమణమ్మ, మెండతిరుపతిరావు తదితరుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామమందిరంలో జరుగుతున్న చాతుర్మాస్యవ్రత సందర్భంగా శనివారం ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా కోటబొమ్మాళి ఆర్యసమాజం వారిచే 18వ గాయత్రీ మహాయజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో యజ్ఞంలో పాల్గొన్నారు. అలాగే ఆదివారం ఉదయం 10 గంటలనుంచి శ్రీరామమందిరంలో ప్రముఖ ప్రవచన కారులచే సత్సంగ సమావేశం నిర్వహించటం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని శ్రీరామకరుణా గీతాశ్రయం ప్రతినిధి, భగవద్గీత ప్రవచన కారులు సనపల కరుణ్కుమార్ తెలిపారు.

తైక్వాండో ఛాంపియన్ షిప్‌కు పూడి కుమార్

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి క్రీడా వికాస్ కేంద్రం క్రీడాకారుడు పూడి కుమార్ జేఎన్టీయూ-జీవి తరుపున అల్ ఇండియా యూనివర్సిటీ పోటీలకు సెలెక్ట్ కావడం తో డిఎస్డిఓ డా.శ్రీధర్రావు, ఐతం ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్ వి.వి.నాగేశ్వరావు అభినందించారని కోచ్ నర్సిపురం. శేఖర్ తెలిపారు, వచ్చే నెల రాజస్థాన్ రాష్ట్రంలో జంజునూలోగల జేజేటియు యూనివర్సిటీలో 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు జరుగునున్న పోటీలకు పూడి కుమార్ 87కేజీల పురుషుల విభాగంలో పాల్గొంటాడని కోచ్ శేఖర్ తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించాలి'

విశాలాంధ్ర-జలుమూరు : జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించాలని, మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు అన్నారు. శనివారం జలుమూరు మండలం సైరిగాం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం రుచికరంగా వండి విద్యార్థులకు వడ్డించాలన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రకళ పెయింటింగ్ పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : స్థానిక శాంతి నగర్ కాలనీ ఆర్ట్స్ కాలేజ్ దగ్గరలో ఉన్న స్విమింగ్ పూల్ ఆవరణంలో లయన్స్ క్లబ్ హర్షవల్లి ఇంటర్నేషనల్ శ్రీకాకుళం వారిచే పిల్లలలో చిత్రకళ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శాంతి ప్రపంచన్ని తయారు చేయాలనే సంకల్పంతో చిత్రకళ పెయింటింగ్ కంపిటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో వివిధ స్కూల్ విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని పర్యావరణం, విజ్ఞనం, వైజ్ఞానం, ప్రపంచ శాంతి అనే అంశంపై చిత్రాలను గీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతు లయన్స్ క్లబ్ హర్షవల్లి వారు నిర్వహించిన పెయింటింగ్ పోటీలకు విశేష స్పందన రావడం చాలా గర్వంగా ఉందని లయన్స్ క్లబ్ వారికీ సుభాబినందనలని అన్నారు. ఈ కార్యక్రమములో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కరణం శోభరాణి మాట్లాడుతూ తమ క్లబ్ ద్వారా సేవ కార్యక్రమాలు సమాజాని పనికొచ్చే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని అలాగే పిల్లలలో సృజనత్మకత శక్తిని తయారుచేయడానికి ముందడుగు మా లయన్స్ క్లబ్ ఏప్పుడు ముందుంటుందని అన్నారు. అలాగే లయన్స్ క్లబ్ పరిశీలకుడు ఎంయస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ సుమారు నూట యేనబై దేశాలలో ఈ లయన్స్ క్లబ్ ఎంటర్నేషనల్ ఎన్నో సేవ కార్యక్రమాలను చేస్తూ ఎందరికో ఉపాధినిస్తూ అభాగ్యులకు ఎప్పుడు తోడుగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అర్షవల్లి వ్యవస్థావక అధ్యక్షులు హారిక ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ సంస్థ అయినా ప్రజలకోసం ప్రజల మనుగడకోసం శాంతి సమాధానాల కోసం పనిచేస్తుందంటే అది ఓకే ఒక సంస్థ లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ ఒకటాని అన్నారు. అలాగే ఈ కార్యక్రమములో భాగస్వాములైన పిల్లల తల్లి తండ్రులకు నా హృదయ పూర్వక అభినందనలని అన్నారు ఈ కార్యక్రమములో నడిమింటి నారాయణరావు జిల్లా టూరిజం ఆఫీసర్, కిరణ్ కుమార్ మోప్మా పి. డి లయన్స్ ప్రతినిధులు వావిలాపల్లి జగన్నాథం నాయుడు, తర్లడ అప్పలనాయుడు, శాసపు జోగినాయుడు, రౌతు శ్రీనివాసరావు గణపతి,పద్మజ, మనిశర్మ సాయిబాబా సోడవారం ఈశ్వరరావు సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఏయూలో ఐటిఈపి కోర్సులో ప్రవేశానికి షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో నాలుగేళ్ల సమీకృత ఉపాధ్యాయ కోర్స్ ఐటిఈప్లిలో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో 42 యూనివర్సిటీల్లోనీ కళాశాలలో ఈ కోర్సుల్లోకి ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పర్యవేక్షణలో ఎన్ సి టి ఈ 2023 పరీక్ష నిర్వహించిందన్నారు. ఈ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి బిఆర్ఏయూలో అడ్మిషన్కు ఆప్షన్ ఎంపిక చేసుకున్న అభ్యర్థులు నవంబర్ 13వ తేదీలోగా వర్సిటీకి దరఖాస్తులను వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా వర్సిటీకి అందజేయవచ్చని చెప్పారు. జనరల్ ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, క్యాటగిరి అభ్యర్థులు 1000 రూపాయలు ఎస్సీ, ఎస్టీ విడబ్ల్యూడి అభ్యర్థులు 500 రూపాయలు దరఖాస్తు రుసుం చెల్లించాలన్నారు. బీఎస్సీ బీఈడీ కోర్సులో 50 సీట్లకు కాను భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం గణితంలోనూ బిఏ బిఈడి కోర్సులో 50 సీట్లు గాను చరిత్ర అర్థశాస్త్రం రాజనీతి శాస్త్రంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఉండాలి అన్నారు. దరఖాస్తు స్వీకరణ అనంతరం వచ్చే 16వ తేదీన మొదటి విడత మెరిట్ జాబితా 21వ రెండో విడత జాబితా విడుదల చేస్తామన్నారు ఈ కోర్సు కు సంబంధించి తరగతులు నవంబర్ 23వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు ఈ వివరాలన్నింటినీ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరిచామన్నారు వర్సిటీకి సంబంధించి సమన్వయకర్తగా వర్సిటీ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్ వ్యవహరిస్తారని చెప్పారు అదనపు సమాచారం కోసం 08942-240945, 96524 57373, 9848252910కు సంప్రదించాలన్నారు అలాగే డబ్ల్యూ డబ్ల్యూ డబల్యు డాట్ బిఆర్ఏయు డాట్ ఇడియు డాట్ ఇన్ వెబ్సైట్ను సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి హెచ్ఎ రాజేంద్రప్రసాద్ విద్యా విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్ రావు డాక్టర్ హనుమంత సుబ్రహ్మణ్యం డాక్టర్ నాగూరు శ్రీనివాస్ పాల్గొన్నారు కాగా ఈ కోర్సు కు సంబంధించి దరఖాస్తు ఫారం ప్రవేశ ప్రకటన తదితర సమాచారాన్ని విసి బుధవారం విడుదల చేశారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఒక స్వచ్ఛంద మానవతా సంస్థ

- జనరల్ సెక్రెటరీ ఎ కె పరీడా
- పెద్ద మొత్తంలో వాలంటీర్ల నమోదు కావాలి - కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: దేశంలో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ ఒక స్వచ్ఛంద మానవతా సంస్థ అని జనరల్ సెక్రెటరీ ఎ కె పరీడా అన్నారు. శనివారం అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గా జనరల్ సెక్రెటరీ ఎ కె పరీడా మాట్లాడుతూ రెడ్ క్రాస్ లో అందరూ సభ్యత్వం పొందాలన్నారు. రాష్ట్రంలో లక్షా యాభైవేల మంది ఎన్.సి.సి క్యాడిట్లు సభ్యులుగా చేరడం జరిగిందన్నారు. దేశంలో రాష్ట్రం మొదటి స్థానం, రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా మెదటి స్థానంలో నిలిచిందిని ఆయన అన్నారు. ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ ఒక మిలియన్ యూత్ రెడ్క్రాస్ వాలంటీర్ల నమోదు చేయడం ఈ సొసైటీ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. వాలంటీర్ల నమోదు కొరకు (హెచ్టీటీపీ//.ఐఆర్సీఎస్ఎస్కెఎల్.జీవోవీ.ఇన్) అనే వెబ్ సైట్ ను ఆయన ఆయన ప్రారంభించడం జరిగింది. ఈ యాప్ యొక్క లక్షణాలను, పనితీరును ఆయన వివరించారు. రెడ్క్రాస్ సొసైటీ ప్రపంచంలో 190 దేశాలలో,16 మిలియన్ల వాలంటీర్లతో సేవలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో పెద్ద మొత్తంలో యూత్ రెడ్క్రాస్ వాలంటీర్ల ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీలో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జె.ఆర్.సి / వై.ఆర్.సి. ఒన్ మిలియన్ వాలంటీర్ల నమోదు కార్యక్రమం శ్రీకాకుళం లో నిర్వహించడం చాలా గర్వంగా ఉందన్నారు. ప్రతీ సంవత్సరం శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ కూడా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వస్తున్నాదన్నారు. ప్రతీ మండలం, స్కూల్స్, కాలేజ్ లో బ్లడ్ డొనేషన్ క్యాంప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ రోజు జిల్లాలో పేదవాళ్లకు అన్నదానం కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. వాలంటీర్ల గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చాలా కార్యకమాలు చేపట్టి సేవాభావంతో, మంచి దృక్పథంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలులో బ్లడ్ డొనేషన్ పై అవగాహనా కల్పించుటకు అనేక కార్యక్రమాలు చేపెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఛైర్మన్ ఎ. శ్రీధర్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ కార్యదర్శి మరియు సి.ఈ.ఓ శ్రీ.ఎ.కె.పరిడా, ఐ.ఎ.ఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ వైస్ ఛైర్మన్ మరియు రెడ్ క్రాస్, శ్రీకాకుళం జిల్లా శాఖ ఛైర్మన్ పి జగన్మోహనరావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ట్రెజరర్ సి.హెచ్. వెంకటేశ్వర రెడ్డి , రెడ్ క్రాస్, శ్రీకాకుళం జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు బి.మల్లేశ్వర రావు, కె. సుధీర్, కె. దుర్గా శ్రీనివాస్, నిక్కు అప్పన్న, నిక్కు హరి సత్యనారాయణ, కళ్యాణ చక్రవర్తి, శ్రీకాంత్, నూక సన్యాసి రావు, బి.చిన్మయ రావు, ఈ కార్యక్రమంలో పాల్గొని ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ మరియు యూత్, రెడ్క్రాస్ వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సూచనలు పాటించండి

క్రమం తప్పని నివారణ చేపట్టండి : ఏడిఏ రజిని

విశాలాంధ్ర-ఆమదాలవలస: రైతులు వ్యవసాయ అధికారులు వివరించిన సూచనలను సలహాలను తప్పనిసరిగా పాటించి పంటకు పట్టిన తెగుళ్లను నివారించుకోవాలని ఏడిఏ బగ్గు రజిని అన్నారు. శనివారం మండలంలోని తోటాడ గ్రామంలో పంట పొలాలను పరిశీలించి ఆర్ బి కే లో రైతులతో మాట్లాడారు. పాము పొడ, దోమపోటు వంటి వరి చేను నాశనం చేసే పురుగులు అధికంగా ఉన్నాయని వాటిని నివారించుకోవాలని రైతులకు వివరించారు. వరి పంటలో యాజమాన్య పద్ధతులతో పాటు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా రైతుల పండించే పంటను ఈ క్రాప్ ద్వారా నమోదు చేసుకోవాలని ఇప్పటికే నమోదు చేసిన వాటిని సంబంధిత ఆర్బికేలలో సరి చూసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు తోటాడ వ్యవసాయ సహాయకులు కూన సుధీర్ లు ప్రతి రైతు భరోసా కేంద్రం వద్ద 26-10-2023 నుంచి 29-10-2023 వరకు ఈ పంట తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందని మరియు గ్రామ సభలు నిర్వర్తించి రైతుల నుంచి వచ్చిన అభ్యర్ధనలను పొందుపరచునున్నమని అన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి వారి భూమి కలిగి ఉన్న రైతు భరోసా కేంద్రం వద్దకు వెళ్ళి వారి వివరాలు అన్ని సరిగా నున్నయ్యో లేవో చూసు కోవలెను. ఏమైనా అభ్యర్ధనలు ఉన్న యెడల వెంటనే తెలిపిన రైతు భరోసా కేంద్రం వారు గ్రీవెన్స్ లో పెట్టి మార్పు చేసెదరని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

రైల్వే అండర్ పాస్ నిర్మాణంతో ఇబ్బందులు పడుతున్నాం

ఎంపీ రామ్మోహన్ నాయుడుకు చెప్పిన రైతులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం అంట్లవరం గ్రామంలో రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద, అండర్వే పాస్ నిర్మాణంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుకు అంట్లవరం రైతులు సమస్యలు ఏ కరువు పెట్టారు. ఈ నిర్మాణం వల్ల రైల్వే ట్రాక్ అవతల వైపు ఉన్న మా పంట పొలాలకు వెళ్లేందుకు తోవలేక ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. నిర్మాణం సంబంధించి మెటీరియల్ అంతా పొలాలకు వెళ్లే దారిలో ఉండడం వల్ల ఇబ్బందులు గురవుతున్నామని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. మా పంట పొలాలకు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని ఎంపీ ని రైతులు కోరారు. దీంతో స్పందించిన ఎంపీ రామ్మోహన్ నాయుడు రైల్వే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు తో పాటు, సంతబొమ్మాళి పంచాయతీ మాజీ సర్పంచ్, రాష్ట్ర చేనేత కార్మికుల సంఘం డైరెక్టర్ కాంతారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు.

జగనన్న సురక్షా కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణచైతన్య

విశాలాంధ్ర-జలుమూరు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని రాణ గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొని అక్కడ జరుగుతున్న వైద్య శిబిరం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ప్రజల ఆరోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గజలక్ష్మి నవరాత్రులు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రత్తకన్న గ్రామం నాయుడు వీధిలోని గజలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. గజలక్ష్మి అమ్మవారి నవరాత్రులను అత్యంత ఘనంగా భక్తి ప్రపత్తులతో జరుపుతున్నారు. శనివారం నాటి నుండి నవరాత్రుల నిర్వాహణ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు చేసారు. పెద్ద సంఖ్యలో మహిళలు కళశాలతో అమ్మవారికి ఆహ్వానం పలికారు. తొమ్మిది రోజుల పాటు వైభవంగా అమ్మవారి పూజలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

నార్త్‌కోస్టల్ యోగా పోటీలకు పయనం

విశాలాంధ్ర- ఇచ్ఛాపురం : పట్టణానికి చెందిన ప్రముఖ యోగా శిక్షకుడు శ్రీకాంత్ మహంతి అతని శిష్యుడు సాయి జగదీష్లు నార్త్ కోస్టల్ యోగా పోటీల్లో పాల్గొననున్నారు. జాతీయ స్థాయిలో వివిధ సందర్భాల్లో పతకాలు సొంతం చేసుకున్న వీరు ఆదివారం విశాఖపట్టణం ఆంధ్రా యూనివర్సిటీ వేదికగా జరిగే పోటీల్లో పాల్గొనడానికి శనివారం పయనమయ్యారు. వీరిని పలువురు ప్రముఖులు, క్రీడాకారులు అభినందించారు.

వెంకటేశ్వర వేక్స్ మై కార్‌తో టర్టిల్ వాక్స్ ఇండియా ఎంఓయు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : టర్టిల్ వేక్స్, ఇంక్., అవార్డు గెలుచుకున్న చికాగోకు చెందిన కార్ కేర్ కంపెనీ శ్రీ వెంటేశ్వరాస్ వాక్స్ మై కార్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో మరో కో-బ్రాండెడ్ కార్-కేర్ స్టూడియోను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. శ్రీకాకుళంలోని పెద్దపాడు రోడ్, వీరన షెడ్ దగ్గర అల్ట్రా-ఆధునిక ట్యూట్లి వ్యాక్స్ డిటైలింగ్ టెక్నాలజీలు మరియు అధిక అర్హత కలిగిన శిక్షణ పొందిన సేవా సిబ్బందితో ట్యూట్లి వ్యాక్స్ కార్ కేర్ స్టూడియో కార్ అందుబాటులో తీసుకొచ్చారు. ఔత్సాహికుల వ్యక్తిగతీకరించిన అభిరుచికి అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించబడిన కార్ డిటైలింగ్ సర్వీస్లు ఉత్పత్తుల యొక్క విస్తృత శ్రేణిని అందిస్తుందని టర్టిల్ వాక్స్ కార్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సాజన్ మురళి పురవంగర చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నుండి కార్ కేర్ పట్ల పెరుగుతున్న ఆసక్తి గమనించి. శ్రీకాకుళంలో ఇక్కడ మరొక కార్ కేర్ స్టూడియోను ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.